



ఖిల్లాఘణపూర్ పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యం

ప్రజా పంపిణీ పక్కదారి

- కొందరు డీలర్లే సూత్రధారులుగా వ్యాపారం
- రూ. లక్షల్లో వ్యవహారం.. ప్రతీ నెల అధికారులకు మామూళ్లు

6



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ చిన్నారెడ్డి, కలెక్టర్ సంతోష్

పరిశోధన ఫలితాలు

వ్యవసాయ అభివృద్ధికి దోహదపడాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి
- కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి స్టాల్స్ పరిశీలన

6



బొటానికల్ గార్డెన్‌లో కాసిన లిప్‌స్టిక్ కాయలు



జడ్చర్ల ప్రభుత్వ కళాశాలలోని బొటానికల్ గార్డెన్‌లోని వెదురు వనం

'సదా'శయం ఔషధ వనం

- జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బొటానికల్ గార్డెన్
- ప్రొఫెసర్ సదాశివయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు
- ఔషధ, అరుదైన మొక్కల పెంపకం

7

అరుదైన, ఔషధ, అంతరించి పోతున్న మొక్కలను సంరక్షించాలనే ఆశయంతో వృక్షశాస్త్ర అధ్యాపకుడు ప్రొఫెసర్ డాక్టర్ సదాశివయ్య ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్ అందరినీ ఆకట్టుకుంటోంది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఈ వనంలో 650 రకాలకు చెందిన దాదాపు ఏడు వేలకుపైగా మొక్కలున్నాయి. వాటికి సంబంధించి విశిష్టతలు, విశేషాలపై ప్రత్యేక కథనం.. - జడ్చర్ల (ఆంధ్రజ్యోతి)



కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్మించిన జొన్నలబొగుడ పంప్‌హౌజ్



పీఆర్ఎల్ఐలో భాగంగా వనపర్తి జిల్లాలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్

అంచనాలు లాంచనాలు

- సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రభుత్వ తీరుతో బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం
- ప్రారంభ అంచనాల కంటే రెండు నుంచి మూడింతలు పెరుగుతున్న వ్యయం
- పీఆర్ఎల్ఐ రూ. 32 వేల కోట్ల ప్రారంభ అంచనా.. ప్రస్తుతం రూ. 55 వేల కోట్లు
- నెట్టెంపాడు రూ. 1428 కోట్లు.. 2022లోనే రూ. 2752 కోట్లకు పెంపు, అయినా పూర్తి కాని ప్రాజెక్టు
- కల్వకుర్తి ప్రారంభ అంచనా రూ.2,100 కోట్లు.. ఇప్పుడు రూ. 5860 కోట్లకు పైగానే..
- రాజీవ్ భీమా, తుమ్మిళ్ల, గట్టు లిఫ్ట్, కోయిల్‌సాగర్ అంచనాలు కూడా అంతే

ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయమే ప్రధాన వనరుగా ఉన్నది. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి రైతుల పరిస్థితిని పరిపుష్టం చేయడానికి ఏ ప్రభుత్వం వచ్చినా సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యంగా చేపడుతోంది. ప్రాజెక్టులను ప్రారంభించేటప్పుడు ఉండే ఉత్సాహం పూర్తి చేయడంలో ఉండటం లేదు. అంచనాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో పనులు దశాబ్దాల పాటు సాగుతూనే ఉన్నాయి. అంచనా వ్యయాలు అమాంతం రెండు, మూడు రెట్లు పెరుగుతున్నాయి. కొత్త ప్రభుత్వాలు మళ్లీ అంచనాలు మార్చడం లాంచనమవుతోంది. దీంతో నీరు పారకుండానే నిధులు ఆవిరవుతున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో చేపట్టిన ప్రతీ ప్రాజెక్టు పరిస్థితి ఈ విధంగానే ఉన్నది. ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తయ్యేనో... వ్యవసాయ భూములకు ఎప్పుడు నీరందేనో అని రైతులు ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పూర్తికాని సాగునీటి ప్రాజెక్టులపై నేటి నుంచి 'ఆంధ్రజ్యోతి' కథనాలు..

ప్రాజెక్టులు పరిహారం -1

మహబూబ్‌నగర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పాలమూరు కరువును తీర్చడం కోసం పలు ప్రభుత్వాల హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. దశాబ్దాలు గడుస్తున్నా అవి పెండింగ్ ప్రాజెక్టులుగానే దర్శనమిస్తున్నాయి. తప్పా పూర్తిస్థాయిలో పనులు మాత్రం కావడం లేదు. ఆయా ప్రభుత్వాలు పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చామని చెప్పుకుంటున్నాయి. వాస్తవ పరిస్థితిని గమనిస్తే ప్రాజెక్టులు సమయానికి పూర్తికాకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం వాటి నిర్మాణాల పూర్తికి భారీ మొత్తంలో ప్రజల సొమ్మును ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రారంభ అంచనాలతో పోల్చినప్పుడు ఆ వ్యయం రెండు నుంచి మూడింతలు పెరుగుతుండటం విస్మయం కలిగిస్తోంది. ఇందుకు ప్రధాన కారణం కాంట్రాక్టర్లు అనుకున్న వేగంతో పనులు చేయకపోవడంతో ఎస్ఎస్ఆర్ (స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్) పెరుగుతూ పోతున్నాయి. ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, అధికారుల ఉదాసీన వైఖరి కూడా ఇందుకు కారణమవుతున్నాయని చెప్పవచ్చు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో (మిగతా 6లో..)

పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 15, 16 ఆదివారం, సోమవారం నిర్వహించనున్న గ్రూప్- 2 పరీక్షలకు అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 12:30 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5:30గంటల వరకు నిర్వహించే గ్రూప్-2 పరీక్షకు అభ్యర్థులు నిర్ణీత సమయం అంటే ఉదయం 9:30 మధ్యాహ్నం అయితే 2:30 లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని తెలిపారు. సమయానికి చేరుకునేలా ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను చూసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని అర్థం చేసుకుని పాటించాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక ఒరిజినల్ గుర్తింపు కార్డు మాత్రమే తీసుకుని రావాలని కలర్ జిరాక్స్ కాపీ తెచ్చిన చెల్లదని తెలియజేశారు. విద్యార్థులు బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే విధమైన వస్తువులు పరీక్ష కేంద్రంలోకి తీసుకురావడానికి అనుమతి లేదన్నారు. సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పేజర్స్ టాబ్లెట్స్ పెన్ డ్రైవ్, బ్లూ టూత్, గడియారం, గణిత టేబుల్, లాగ్ పట్టికలు, పర్స్ పరీక్ష ప్యాడ్, నోటు బుక్స్ లేదా విడి పేపర్లు, ఆభరణాలు, (మంగళసూత్రం, గాజులు తప్పా)హ్యాండ్ బ్యాగులు, పౌచ్‌లు తీసుకొని రావద్దని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించేది లేదన్నారు. ఒకవేళ డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్ బ్లర్‌గా ఉన్న ఫొటో సరిగా కనిపించకపోయినా (3) పాస్పోర్ట్ సైజు ఫొటోలతో వెబ్‌సైట్‌లో పెట్టిన ప్రొఫార్మాలో అండర్ టేకింగ్ లెటర్‌పై గెజిటెడ్ అధికారి సంతకం తీసుకుని రావాల్సి ఉంటుందని తెలిపారు. దివ్యాంగులు పరీక్ష రాసేందుకు స్క్రయిబ్ అర్హత కలిగిన వారు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ చీఫ్ సూపరింటెండెంట్‌కు చూపించాల్సి ఉంటుందని చెప్పారు.

ఫలితాల మెరుగే లక్ష్యంగా కార్యాచరణ

- డీఐఈవో హృదయరాజు

గద్వాల టౌన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫలితాలను మెరుగు పరచడంతో పాటు వచ్చే ఏడాది జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లను పెంచేందుకు ఇప్పటి నుంచి తగిన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం.హృదయరాజు తెలిపారు.

కార్యాచరణకు సంబంధించి శుక్రవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలు...

పర్యవేక్షణ ఎలా సాగుతున్నది ?

ఇంటర్ బోర్డు నూతన డైరెక్టర్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు అన్ని కళాశాలలను రెగ్యులర్‌గా సందర్శిస్తున్నాం.

కొనసాగుతు న్న బోధన, పూర్తి చేసిన సిలబస్ వివరాలను సేకరించి అవసరమైన చోట రివిజన్ తరగతు లు నిర్వహణకు ఆదేశాలు ఇచ్చాం.

ఫలితాల కోసం ఎలాంటి చర్యలేవి?

విద్యా సంవత్సరం ఆరంభం నుంచే చాప్టర్ వారీగా విద్యార్థులకు స్లిప్ టెస్టులు నిర్వహించడం ద్వారా సబ్జెక్టుపై పట్టు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాం.

పరీక్షలకు విద్యార్థుల సమాయత్తం ఎలా?

90రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా వందశాతం సిలబస్‌ను పూర్తి చేయడంతో పాటు సబ్జెక్టులు, చాప్టర్ల వారీగా ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహించేందుకు ప్రిన్సిపాల్స్‌కు తగిన సూచనలు అందజేశాం.

విద్యార్థుల గైర్హాజరు నివారణకు చర్యలు ఏవీ?

జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల గైర్హాజరు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో అలాంటి విద్యార్థుల తల్లిదండ్రులతో సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పిస్తారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు నిర్వహించే యాక్షన్ ప్లాన్ ఆధారంగా తరగతులకు గైర్హాజరు అయిన వారికి సైతం తగిన రీతిలో బోధన అందించి వార్షిక పరీక్షలకు సిద్ధం చేస్తారు. ఇప్పటికే దాదాపు అన్ని కళాశాలల్లో సిలబస్ చివరి దశలో ఉన్నందున యాక్షన్ ప్లాన్ అమలు చేసేందుకు అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ ఇప్పటికే తగిన ప్రణాళికను సిద్ధం చేశారు.



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఫేక్ ఉద్యోగాలు!

- నకిలీ స్టడీ సర్టిఫికెట్లతో ఓ ప్రబుద్ధుడి నిర్వాకం
- కష్టపడి చదివినా నిరుద్యోగులకు దక్కింది నిరాశే
- అచ్చంపేట ఆశ్రమ పాఠశాలలో రికార్డులో పేరు నమోదుతో వెలుగుచూసిన వైనం
- అదుపులో ప్రధానసూత్రధారుడు...?
- రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్‌కు ఫిర్యాదు

అచ్చంపేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగాలలో ఫేక్ ఉద్యోగస్థులు చేరిపోతున్నారు. చదివింది ఒకచోట అయితే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగ ఖాళీలు ఎక్కువగా ఉండటంతో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన దాదాపు 70నుంచి 80మందికిపైగా ఆ జిల్లాలో చదివినట్లు ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలలో చేరిపోయారని అదే జిల్లాకు చెందిన కొంత మంది నిరుద్యోగులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం పూల్యానాయక్ తండాకు చెందిన రవీందర్ ఇటీవల కాలంలో వెలువడిన ఉపాధ్యాయ పోస్టులో ఎంపికయ్యారు.

అచ్చంపేట పట్టణంలోని ఆశ్రమ పాఠశాలలో ఐదు నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదివారు. అయితే ఒకటి నుంచి నాలుగవ తరగతి వరకు 'న్యూ హరిజన్ పాఠశాల'లో చదివినట్లు ఇక్కడ ఉన్న రిజిస్టర్‌లో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఎల్లయ్య సహకారంతో ఎవరూ లేని సమయంలో నమోదు చేసినట్లు ఉన్నతాధికారుల తనిఖీలో తేటతెల్లమయ్యింది.

ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారించే చేసే క్రమంలో ఫేక్ సర్టిఫికెట్లు ఉన్నట్లు తేలడంతో ఇంకా లోతుగా విచారణ జరుపుతున్నట్లు అచ్చంపేట ఎస్సై రమేష్ తెలిపారు. ఇదిలా ఉంటే షాద్‌నగర్‌లో నివాసం ఉంటున్న రమేష్, అతని భార్య సంగీత లంగర్‌హౌస్‌లోని లక్ష్మీనగర్‌కు చెందిన ఆమె అక్కడి పాఠశాలలో చదివి ఇటీవల వెలువడిన ఫలితాలలో 1:3లో ఎంపికయ్యింది. ఉద్యోగం వస్తుందనుకున్నా రాకపోవడంతో స్టడీ సర్టిఫికెట్‌ల వ్యవహారంలో అనుమానం కలిగి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఉద్యోగం వచ్చినట్టే వచ్చి చేజారిన దాదాపు 20మంది దాకా బాధితులు ఉంటారని ఆమె భర్త రమేష్ 'ఆంధ్రజ్యోతి'తో పేర్కొన్నారు. కాగా, ఉమ్మడి జిల్లాకు చెందిన చాలా మంది స్థానిక పాఠశాలలో చదివినట్లు స్టడీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు తెలుస్తున్నది.

ఫేక్ సర్టిఫికెట్ల సూత్రధారి నల్లమల వాసి

ఫేక్ సర్టిఫికెట్ల సూత్రధారి నల్లమల ప్రాంతంలోని పదర మండలకానికి చెందిన ఒక ఉపాధ్యాయుడని తెలిసింది. పూర్తిస్థాయిలో విచారణ చేపడితే ఫేక్ సర్టిఫికెట్ల దందాలో ఎంతమంది ఉన్నారన్నది తేటతెల్లం కానుంది. ఇప్పటికే ఆ ఉపాధ్యాయున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇతని వెనుక ఎంతమంది ఉన్నారన్నది విచారిస్తే కానీ తెలిసేటట్టు లేదు. ఏది ఏమైనా అడ్డదారిలో ఉద్యోగాలు పొందిన వారిలో ఈ ఉదంతం వెలుగులోకి రావడంతో వారి గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి.

పబ్బతి హనుమా.. పాహిమాం

- కొనసాగుతున్న అంజన్న బ్రహ్మోత్సవాలు
- శివపార్వతుల కల్యాణోత్సవం, గజవాహన సేవ
- ఆకట్టుకున్న సీతారాముల కల్యాణ నాటక ప్రదర్శన

6



మద్దిమడుగు ఆలయంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

కవర్లతో బెదుర్లు

క్లిక్.. క్లిక్..



వనపర్తి జిల్లా కేంద్రం నుంచి చిట్యాలకు వెళ్లే దారి మధ్యలో తుకం మడికి రక్షణగా ఓ రైతు చుట్టూ చీరలు, మధ్యలో ప్లాస్టిక్ కవర్లను కట్టాడు. తుకాన్ని పక్షులు తొక్కకుండా, పశువులు మేయకుండా వాటిని కట్టానని చెప్పాడు. ప్లాస్టిక్ కవర్లు గాలికి ఊగుతూ, శబ్దం చేయడంతో పక్షులు రావడం లేదని తెలిపాడు. అటుగా వెళ్తున్న వారు దీనిని చూసి ఐడియా అదిరింది! అని అనుకుంటున్నారు.

- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, వనపర్తి



ఘాటెక్కిన ఉల్లి

- కిలో 50 నుంచి 60 రూపాయలు
- కొనలేకపోతున్న సామాన్యులు

ఏ కూరలోనైనా ఉల్లి లేనిదే రుచించదు. అలాంటి ఉల్లి ధరలు ప్రస్తుతం కొండెక్కి కూర్చున్నాయి. సామాన్య ప్రజానీకం వాటిని కొందామంటే జంకుతున్నారు. రెండు నెలల క్రితం కిలో రూ. 30 ఉన్న ఉల్లిగడ్డల ధర ఇప్పుడు ఏకంగా 60 రూపాయల దాకా ఎగబాకింది. వీటి పెరుగుదలకు ఎగువ రాష్ట్రాల్లో అధిక వర్షాలే ప్రధాన కారణంగా పలువురు పేర్కొంటున్నారు.

- నాగర్‌కర్నూల్ టౌన్, (ఆంధ్రజ్యోతి)

● వివరాలు 6వ పేజీలో...

● కొనలేకపోతున్నాం



మడుం ఉల్లిగడ్డలను 550 రూపాయలు పెట్టి కొన్నా. ఇదివరకు ఎన్నడూ ఇంత రేటు పెట్టి కొనలేదు. కూలీ నాలీ చేసుకునే మాలాంటోళ్ల ఈ రేట్లకు ఉల్లిగడ్డలు కొనలేకపోతున్నాం. ఉల్లిగడ్డ లేకుండా కూర చేయలేం. తప్పదన్నట్లు కొనాల్సి వచ్చింది. ప్రభుత్వం ఉల్లిగడ్డ ధరలను తగ్గించేలా చూడాలి.

- కిష్టమ్మ, సంజీవపూర్, పెద్దకొత్తపల్లి మండలం



అమ్మకానికి ఉంచిన ఉల్లిగడ్డలు

రూ. 2 కోట్ల విలువైన మాదకద్రవ్యాల దహనం

- ఉమ్మడి జిల్లాలో ఏడాది కాలంలో పట్టివేత
- కాల్చేసిన డ్రగ్ డిస్పోజల్ కమిటీ

● వివరాలు 6వ పేజీలో...

ఘాటెక్కిన ఉల్లి..

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉల్లి ధరలు కొండెక్కి కూర్చున్నాయి. ఫలితంగా కోయకుండానే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. గత ఏడాది డిసెంబరులో కూడా ఉల్లి సాధారణ ధరలకే లభించిన ఉల్లిగడ్డ ధరలు మార్కెట్‌లో రోజు రోజుకు పెరుగుతున్నాయి. రెండు నెలల క్రితం కిలో 20 నుంచి 30 రూపాయలు ఉన్న ఉల్లిగడ్డల ధర ఇప్పుడు ఏకంగా 50 నుంచి 60 రూపాయలకు చేరుకుంది. నాణ్యతను బట్టి హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో 40 నుంచి 50 రూపాయలకు అమ్ముతుండగా రిటైల్ వ్యాపారులు కిలో 50 నుంచి 60 రూపాయలకు అమ్ముతున్నారు. దీంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఉల్లిగడ్డ కొనాలంటేనే భయపడుతున్నారు. ఉల్లిగడ్డ లేనిదే రుచించని కూరలు పెరిగిన ధరలతో కొనేదేలా అని వాపోతున్నారు.

● అధిక వర్షాలే ప్రధాన కారణం

ముఖ్యంగా జిల్లాకు దిగుమతి చేసుకునే కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ ఏడాది రెండు నెలల క్రితం కురిసిన అధిక వర్షాలే కారణమని వ్యాపారులు అంటున్నారు. అంతే కాకుండా స్థానికంగా రైతుల నుంచి సరఫరా తగ్గిపోవడంతో వ్యాపారులు దూర ప్రాంతాల నుంచి ఉల్లిని దిగుమతి చేసుకుని అమ్ముతున్నారు. దీంతో దిగుమతి సుంకం కలుపుకొని, ట్రాన్స్‌పోర్టు చార్జీలను కలుపుకొని ఉల్లి ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నారు. గత ఏడాది రబీ సీజన్ పాత స్టాక్ అయిపోయిందని, కొత్త స్టాక్ మార్కెట్‌లోకి ఇంకా రాలేదని పేర్కొంటున్నారు. మరో పది రోజుల్లో ఉల్లి ధరలు సాధారణ స్థాయికి వచ్చే అవకాశం ఉందంటున్నారు.

● పది రోజుల్లో తగ్గే అవకాశం ఉంది



మన ప్రాంతం నుంచి రైతులెవ్వరూ ఉల్లిని పండించి మార్కెట్‌కు తేవడం లేదు. దీంతో దూర ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ట్రాన్స్‌పోర్టు చార్జీలను కలిపి అమ్మాల్సి వస్తోంది. దీనికి తోడు ఈ సారి అధిక వార్షాల కారణంగా అక్కడ ఉల్లిగడ్డ దిగుబడి తగ్గింది. దీంతో ఉల్లి ధరలు కాస్త పెరిగాయి. మరో పది రోజల్లో ఉల్లి ధరలు తగ్గే అవకాశం ఉంది.

- శ్రీనివాస్, హోల్‌సేల్ వ్యాపారి, నాగర్‌కర్నూల్

ప్రజా పంపిణీ పక్కదారి

» కొందరు డీలర్లే సూత్రధారులుగా వ్యాపారం

» రేషన్ షాపుల వద్ద లబ్ధిదారుల నుంచి రూ.10, 12కు కొనుగోలు చేస్తున్న డీలర్లు

వనపర్తి అర్బన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు ప్రభుత్వం పంపిణీ చేసే ఉచిత బియ్యం అక్రమార్కులకు వరంగా మారింది. జిల్లాలో కొందరు రేషన్ డీలర్లు బియ్యాన్ని అక్రమ పద్ధతిలో మళ్లించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరికి తోడు రైస్ మిల్లర్లు కూడా ఈ దందాలో ఆరితేరారు. రోజు వారీగా మిల్లర్లు డీలర్ల నుంచి దొడ్డు బియ్యాన్ని కొనుగోలు చేసి సేకరించి సన్న బియ్యంగా మార్చి విక్రయించే దందాను సాగిస్తున్నారు. ఫలితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అయ్యే బియ్యం అక్రమార్కులకు కాసులను కురిపిస్తున్నాయి. ప్రభుత్వ సొమ్మును తమ అక్రమ సంపాదనకు మార్చుకుంటూ కోట్లల్లో కొల్లగొడుతున్నారు. ఈ దందాకు రెవెన్యూ, పోలీస్, సివిల్ సప్లయ్ అధికారుల పాత్ర సహకారంగా మారింది.

● ప్రధానంగా డీలర్లే సూత్రధారులు

జిల్లాలో రేషన్ బియ్యం దందా వెనుక కొందరు డీలర్లే ప్రధాన సూత్రధారులుగా మారారు. రైస్ మిల్లర్లతో పాటు రేషన్ దందా చేసే వ్యాపారులతో చేతులు కలిపి ప్రతీ నెల లక్షల్లో అక్రమ సంపాదనను వెనకేసుకుంటున్నారు. ప్రభుత్వం ఒక కుటుంబంలోని తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యాన్ని అందజేస్తుంది. ఇదే అదునుగా భావించిన కొందరు రేషన్ డీలర్లు దుకాణాల వద్ద లబ్ధిదారులతో తంబు వేయించుకొని బియ్యం తూకం చేసి అక్కడే వారి దగ్గర రూ.10, రూ.12ల చొప్పున కొనుగోలు చేసి వారికి నగదు వెంటనే ఇచ్చేస్తున్నారు. గతంలో కొన్ని నెలల పాటు సన్న బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వం ప్రస్తుతం చేయకపోవడంతో దొడ్డు బియ్యాన్ని ఎవరు కూడా తినడం లేదు.

కనీసం దుకాణాల దగ్గరికి వచ్చి బియ్యాన్ని కూడా తీసుకువెళ్లడం లేదు. ప్రతీ నెల ఒకటి నుంచి 20వ తేదీ వరకు దుకాణాల వద్ద తంబు వేసి డబ్బులు తెచ్చుకుంటున్నారు.

ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే అక్కడే వ్యాపారులు దుకాణానికి సమీపంలో వాహనాలను నిలిపి దొడ్డు బియ్యాన్ని వాహనాలలో తరలిస్తున్నారు. ఈ తతంగమంతా అధికారుల కనుసన్నల్లోనే నడుస్తుందని ఆరోపణలు ఉన్నాయి.

● మిల్లర్లే అక్రమార్కులు

రేషన్ బియ్యాన్ని అక్రమ మార్గాల్లో కొందరు మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన బియ్యాన్ని మర పట్టించి సన్న బియ్యంగా మార్చి విక్రయిస్తున్నారు. ఇలా రూ.కోట్లలో సాగుతున్న అక్రమ బియ్యం దందాలో కొందరు మిల్లర్లే అన్నీ తానై వ్యవహరిస్తూ నడుపుతున్నారు. మర పట్టించి సన్న బియ్యంగా మార్చి విక్రయిస్తున్నారు. వీటినే మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

● అధికారులకు రూ. లక్షల్లో వాటాలు

రేషన్ బియ్యం అక్రమ దందాలో డీలర్ల నుంచి మిల్లర్ల వరకు ప్రతీ ఒక్క వ్యాపారి తమ మండలంతో పాటు జిల్లా అధికారి తన కనుసైగల్లో పెట్టుకుంటున్నారు. అధికారులకు పట్టుబడిన సమాచారం వచ్చినా అక్కడి నుంచి బయటపడేలా వారి నుంచి ముందస్తు సమాచారం వచ్చేలా ప్రతి నెల వేల రూపాయల నుంచి లక్షల్లో ముడుపులిస్తున్నారు. ఈ దందాను అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలు ప్రేక్షక పాత్రను వహిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ప్రతీ నెల వాటాలు ముట్టడమే అనే ఆరోపణలు ఉన్నాయి. ఎప్పుడో ఒకసారి ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తే గాని నామమాత్రంగా రికార్డుల్లో ఉండటానికి అడపాదడపా కేసులు చేస్తున్నారు.

● ఈ ఏడాది 36 కేసులు..

506 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

ఈ ఏడాది వనపర్తి జిల్లా వ్యాప్తంగా అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తులపై 36, 6ఏ కేసులు నమోదయ్యాయి. వారి నుంచి 504 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 17 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పీడీఎఫ్ బియ్యంతో పాటు వాహనాల విలువ సుమారు రూ.31,37,790 ఉంటుందని సమాచారం. అయితే పీడీఎస్ దందాలో అధికారులు స్వయంగా దాడులు చేసి పట్టుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. వ్యాపారులే ఒకరి మీద ఒకరు అధికారులకు సమాచారం ఇచ్చి పట్టిస్తున్నారు. అధికారుల కళ్లముందే డీలర్లతో పాటు రైస్ మిల్లు వ్యాపారులు పీడీఎస్ దందా నిర్వహిస్తున్న చర్యలు తీసుకోకపోవడంతో రేషన్ మాఫియా రోజు రోజుకు పెరిగిపోతుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ అరికట్టాలంటే జిల్లా ఉన్నతాధికారులు రేషన్ దుకాణాల వద్ద కొనుగోలు చేస్తున్న డీలర్లతో పాటు రైస్ మిల్లుల్లో దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యంగా మర ఆడించి విక్రయిస్తున్న వ్యాపారులపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఖిల్లాఘణపురంలోని దివ్య, నవ్య రైస్ మిల్లుల్లో ఇటీవలే విక్రయించడానికి తీసుకువచ్చిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు



ఖిల్లాఘణపురంలో స్వాధీనం చేసుకున్న బియ్యం(ఫైల్)

ఆన్‌లైన్‌లో యూనో యాప్ ద్వారా

రూ.43వేల మాయం

● పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మునిసిపల్ ఉద్యోగి

గద్వాల క్రైం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): క్రాప్‌లోన్ ఆన్‌లైన్ ట్రాన్స్‌జెక్షన్ పేరుతో రూ. 43వేలు మాయమైనట్లు గద్వాల మునిసిపల్ ఉద్యోగి గట్టన్న శుక్రవారం తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాలకు సంబంధించిన మునిసిపల్ ఉద్యోగికి సంబంధించి గతంలో క్రాఫ్‌లోన్‌లో రుణం తీసుకోగా ఇందులో 23వేలు రుణమాఫీ రాగా ఇంకా 34 వేలు కట్టాల్సి ఉన్నదన్నారు. ఈ విషయంపై గురువారం బ్యాంక్ నుంచి సమాచారం రావడంతో ఫీల్డ్ ఆధికారితో మాట్లాడి రేపు పంపిస్తానని చెప్పి వచ్చానన్నారు. అయితే అలా మాట్లాడిన కొద్దిసేపటికే నడిగడ్డ ముదిరాజ్ బలగం గ్రూప్ నుంచి యూనో యాప్ ద్వారా కేవైసీ అప్‌డేట్ చేసుకోమని వచ్చింది. దీనిని పార్మార్డ్ చేసింది గోనుపాడుకు చెందిన ఓ వ్యక్తి. అయితే ఈ యూనో యాప్ బ్యాంకు నుంచి వచ్చిందేమోనని, బ్యాంకు ఫీల్డ్ అధికారి పంపాడేమోనని భావించి వెంటనే మునిసిపల్ ఉద్యోగి అందులో ఉన్న బ్లూటిక్స్‌పై ప్రెస్ చేయడంతో వెంటనే సెకన్‌లో ఒక ఓటీపీ వచ్చిందని, వెనువెంటనే తన ఖాతాలో ఉన్న రూ. 43వేలు మాయం అయ్యాయన్నారు. అయితే ఈ విషయంపై యాప్‌లో పార్వార్డ్ చేసిన గోనుపాడు గ్రామానికి చెందిన వ్యకిని అడుగగా నా నంబర్‌పై ఎవరు చేశారో తెలియదన్నారు. అంతేగాక రుణమాఫీ అయిన రూ. 23 వేలు కూడా ఇప్పుడు కాలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే అయ్యాయని మునిసిపల్ ఉద్యోగి తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా తాన డబ్బులు పోయినట్లు పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు.

పరిశోధన ఫలితాలు

వ్యవసాయ అభివృద్ధికి దోహదపడాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి



వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న చిన్నారెడ్డి, కలెక్టర్

బిజినేపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో సాధించిన పరిశోధన ఫలితాలు వ్యవసాయ అభివృద్ధికి దోహదపడాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని పాలెంలోని దక్షిణ తెలంగాణ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన స్థానం డైమండ్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తులు, నూతన వంగడాల ప్రదర్శన, వ్యవసాయ పనిముట్లు తదితర స్టాల్స్‌ను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. పరిశోధన కేంద్రం పరిధిలో మూడు ఏరువాక కేంద్రాలు, ఐదు కేవీకేలు ఉన్నాయని ఏడీఆర్ డాక్టర్ వెంకటయ్య వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తల ఆవిష్కరణలను ఈ ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకొని సాగులో అధిక లాభాలను అర్జించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అనంతరం ఉత్తమ రైతులకు, సిబ్బందికి ప్రోత్సాహకాలను అందజేశారు. పాలెం ఆర్ఏఆర్ఎస్ పూర్వపు ఏడీఆర్‌లు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటరమణ, టీకే సింగ్, పీజేటీఏయూ బోర్డు మెంబర్ సురేందర్, కేవీకే కోఆర్డినేటర్లు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, ఏరువాక కోఆర్డినేటర్లు భరత్ భూషణ్, సహెద్, అనిల్, పాలెం ఏటీపీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణి, సుధాకర్, డాక్టర్ పద్మజ, డాక్టర్ రామాంజనేయులు, ఆయా విభాగాల శాస్త్రవేత్తలు, బోధన, బోధనేతర, వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు, రైతులు ఉన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు విజయవంతం

- రాష్ట్ర స్థాయికి ఎంపికైన 26 ప్రదర్శనలు

- ఉత్తమ ప్రదర్శనలకు ప్రశంసా పత్రాలు అందజేత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి రమేష్‌కుమార్

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విజయవంతంగా ముగిశాయని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ప్రదర్శనల విద్యార్థులకు శుక్రవారం జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల నుంచి 512 ప్రదర్శనలు ఏర్పాటు చేయగా అందులో 26 ప్రదర్శనలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ విద్యా కేంద్రంలో బుధ, గురు, శుక్రవారాల్లో మూడు రోజులు పాటు నిర్వహించిన ప్రదర్శనలను దాదాపు వెయ్యి మంది విద్యార్థులు సందర్శించి తిలకించారని తెలిపారు. ఈ నెల చివరి వారంలో రాష్ట్ర పోటీల్లో జిల్లా నుంచి ఎంపికైన 26 ప్రదర్శనలతో విద్యార్థులు పాల్గొటారన్నారు. జూనియర్ విభాగంలో 7, సీనియన్ విభాగంలో 7, ఒక్కో సెమినార్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఒకటితో పాటు 10 ఇన్‌స్పైర్ మానక్ అవార్డు కలిపి మొత్తం 26 ప్రదర్శనలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. సైన్స్ అధికారి రాజశేఖర్‌రావు, ఏసీ రాజశేఖర్‌రావు, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.40 కోట్ల పనులకు కౌన్సిల్ ఆమోదం

● పాలమూరులో ఒక్కో వార్డుకు రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల కేటాయింపు

● పార్టీలకు అతీతంగా నిధులు ఇవ్వడంతో సభ్యుల హర్షం

● కౌన్సిల్ గడువు ముగుస్తున్నందున పనులు త్వరగా చేయించాలని విన్నపం



హాజరైన సభ్యులు, మాట్లాడుతున్న బీజేపీ సభ్యుడు అంజయ్య

మహబూబ్‌నగర్, డిసెంబరు 13: మహబూబ్‌నగర్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నడూ లేని విధంగా రూ.40 కోట్ల పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఒక్కో వార్డుకు రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షలతో పాటు మరికొన్ని వార్డులకు అంతకన్నా ఎక్కువ నిధులు కేటాయించారు. ఒకే సారి తమ వార్డులకు అధిక మొత్తంలో నిధులు కేటాయించడంతో అధికార పార్టీతో పాటు బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల సభ్యులు పార్టీలకకు అతీతంగా చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌పై ప్రశంసలు కురిపించారు. త్వరగా టెండర్లు నిర్వహించి, ప్రస్తుత కౌన్సిల్ గడువు ముగిసేలోపు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులంతా ముక్తకంఠంతో సభను కోరారు. అన్ని వార్డులకు కేటాయించిన రూ.40 కోట్ల నిధులకు కౌన్సిల్ ఆమోదం చెప్పింది.

నిధులు తిరిగివ్వాలనడం సరికాదు

బీజేపీ ఫ్లోర్ లీడర్ అచ్చుగట్ల అంజయ్య మాట్లాడుతూ గతానికి భిన్నంగా అన్ని వార్డులకు అధికంగా నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. గతంలో రూ.3.50 కోట్లను గ్రీనరీ కోసం హరితహారం నిధులు ఖర్చు చేశారన్నారు. అప్పుడు ముడా నుంచి నిధులు ఇప్పించగా, ఇప్పుడు ఇచ్చిన నిధులు తిరిగివ్వాలని ముడా లెటర్ రాయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పురపాలికలో నిధులు లేనప్పుడు ముడాకు అన్ని నిధులు ఎలా ఇస్తారని, అసలు గతంలో చేపట్టిన ఆ పనులు ఎక్కడెక్కడ చేపట్టారో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మునిసిపాలిటీ ముందు స్ట్రీట్‌వెండర్ దుకాణాలు ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. లేదంటే అక్కడ ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. అలాగే రాజీవ్ చౌరస్తాలో తిలక్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని, పక్కనే మరో వర్గానికి చెందిన మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరడం సరికాదన్నారు. దీనిపై పలువురు సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చైర్మన్ జోక్యం చేసుకుని సభను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని, ఈ విషయాన్ని సభలో కాకుండా తరువాత చర్చిద్దామని సభ్యులకు సర్దిచెప్పారు.

రూ.10 లక్షలకే ఎదురు చూడాల్సి వచ్చేది

కట్టా రవికిషన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదివరకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకే ఎదురుచూడాల్సి వచ్చేదని, ఇప్పుడు రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షలు కేటాయించడం గొప్ప విషయమన్నారు. ఎంఐఎం సభ్యులు సాజిద్ మాట్లాడుతూ నాలుగేళ్లలో కేటాయించని నిధులు ఏడాది కాలంలోనే కేటాయించారని చైర్మన్‌పై ప్రశంసలు కురిపించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ రావుల అనంతరెడ్డి మాట్లాడుతూ ఏడాదిగా తన వార్డులో ఒక్కపని కూడా జరగలేదన్నారు. హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం శిలాఫలకంపై ప్రొటోకాల్ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కో ఆప్షన్ అసద్ అడ్డుతగిలారు. నాలుగేళ్లు ఏం పనులు చేశారో కూడా చెప్పాలని కోరడంతో ఇద్దరి మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. చైర్మన్ ఆనంద్ స్పందిస్తూ కావాలని అనంతరెడ్డి పార్టీ ఆదేశాల మేరకు మాట్లాడుతున్నారని, మనస్ఫూర్తిగా మాట్లాడటం లేదన్న విషయం తెలుస్తుందన్నారు. ఇకనుంచి ఆ వార్డులో జరిగే పనులన్నీ దగ్గరుండి చేయిస్తానని స్పష్టం చేశారు. కౌన్సిలర్లు రమాదేవి, రశ్మిత, స్వప్న మాట్లాడుతూ నాలుగేళ్లుగా వార్డులలో ఎలాంటి పనులు చేయలేదని, ఇప్పుడు నిధులు కేటాయించడంతో వార్డుల్లో ధైర్యంగా తిరిగే పరిస్థితి ఉందన్నారు.

గోవింద్ ఆవేదన.. ఆనంద్ భరోసా

అధికార పార్టీ సభ్యులు గోవింద్ మాట్లాడుతూ తన వార్డులో ఎలాంటి పనులు చేపట్టడంలేదని, నిధులు కేటాయించినా పనులు జరగడం లేదని వాపోయారు. ఇదివరకున్న చైర్మన్ పనులు చేయలేదని, చైర్మన్‌ను మార్చిన తరువాత కూడా అదే పరిస్థితి ఉందన్నారు. పనులు జరగాలంటే కాళ్ళు మొక్కాలా? అని ప్రశ్నించారు. సభ్యులంతా సంతోషంగా ఉన్నారని, తాను మాత్రం లేనని అన్నారు. దీనికి చైర్మన్ ఆనంద్ గౌడ్ బదులిస్తూ కొంతకాలంగా గోవింద్ ఆరోగ్యం బాగలేదని, తానే ఆయనకు ఫోన్ చేసి వార్డులో ఏమేం పనులు పెట్టాలో అడిగి పెట్టడం జరిగిందన్నారు. అధికారులు, కౌన్సిలర్‌లు అందరం కలిసి గోవింద్ వార్డులో పనులు చేయించేందుకు బాధ్యత తీసుకుందామని చెప్పారు. వెంటనే టెండర్లు వేయించి పనులు చేయిస్తే మళ్లీ సభ్యులు ప్రజల వద్దకు వెళ్లడానికి అవకాశం ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా నిధులు కేటాయించామన్నారు. వార్డులలో తిరిగినప్పుడు కాలనీ సమస్యలు చాలా చూశానని, అందుకే నిధులు కేటాయించామన్నారు. సభ్యులు వెంటపడి దగ్గరుండి పనులు చేయించుకోవాలని కోరారు. సమావేశంలో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

వ్యయం మూడింతలు

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎంజీకేఎల్ఐ), జవహర్ నెట్టెంపాడు, రాజీవ్ భీమా, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, తుమ్మిళ్ల, గట్టు ఎత్తిపోతల పథకాల న్నింటిలోనూ ఇదే దుస్థితి ఉన్నది. రైతులకు నీరివ్వడానికి తాత్కాలిక పద్ధతులు చేపట్టిన ప్రభుత్వాలు శాశ్వతంగా స్థిరీకరణ చేయకుండా ప్రాజెక్టుల వ్యయం పెంచుతున్నాయి.

పీఆర్ఎల్ఐ అంచనా వ్యయం రెండింతలు

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామ శివారులోని కోతి గుండు సమీపంలో శ్రీశైలం తిరుగు జలాలను వినియోగించుకునేలా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐ) రూపొందించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులకు 2016 జూన్‌లో రూ. 32,500 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించారు. మొత్తం ఆరు జిల్లాలు, 70 మండలాల్లోని 1226 గ్రామాలకు తాగునీరు, 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. అందులో ఇప్పటివరకు రూ. 26,262 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా రూ. 8,938 కోట్లు పాత అంచనాల ప్రకారం ఖర్చు చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని పునఃప్రతిపాదించారు. దాని ప్రకారం ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు రూ. 55,086 కోట్లవుతుంది. కానీ ఇప్పటికీ ఒక్క ఎకరాకు కూడా నీరందలేదు. మళ్లీ రేట్లు పెంచితే ఆ మొత్తం రూ. 80 వేల కోట్ల వరకు చేరుకుంటుందని ఇరిగేషన్ నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్‌లో రూ. 1285 కోట్లు పీఆర్ఎల్ఐకి ప్రభుత్వం కేటాయింపులు చేసింది.

నెట్టెంపాడు రెండింతలపైనే

జూరాల బ్యాక్ వాటర్ ఆధారంగా 2005లో జవహర్ నెట్టెంపాడు లిఫ్టును ప్రతిపాదించి అదే సంవత్సరం జీఓ నెంబర్ 108 ద్వారా రూ. 1428 కోట్ల అంచనాతో పనులు ప్రారంభించారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లోని 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాలి. ఇప్పటివరకు 1.42 లక్షల ఎకరాలకు మాత్రమే నీరందుతోంది. ప్రధానమైన 99, 100 ప్యాకేజీలు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ ప్రాజెక్టు అంచనాలు ప్రస్తుతం రూ. 2754 కోట్లుగా ఉన్నది. ఇప్పటివరకు రూ. 2503 కోట్లు ఖర్చు చేయగా ఇంకా రూ. 231.36 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 105 కోట్లు కేటాయించారు. అవి కూడా రివైజ్డ్ ఎస్టిమేషన్‌కే సరిపోవడం లేదు. ఇదికాక ర్యాలంపాడు లీకేజీల కారణంగా ప్రాజెక్టును నింపడం లేదు. దాన్ని మరమ్మతు చేయాలంటే మరో రూ. 150 కోట్లు అవసరమవుతాయని అంచనాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రెండేళ్లు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది.

కల్వకుర్తి వ్యయం మూడింతలు

కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలం బ్యాక్ వాటర్ ఆధారంగా 2005లో చేపట్టారు. ప్రారంభంలో 25 టీఎంసీలను ఎత్తిపోయడం ద్వారా 3.65 లక్షల ఎకరాలకు నీరివ్వాలని లక్ష్యంగా పెట్టుకొని రూ. 2100 కోట్లతో అంచనా వ్యయం నిర్దేశించారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టును రీడిజైన్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం 25 టీఎంసీలను 40 టీఎంసీలకు పెంచింది. ప్రాజెక్టు ఆయకట్టును కూడా 4.50 లక్షలకు పెంచింది. ప్రస్తుతం ప్రాజెక్టు అంచనా మూడింతలు పెరిగి రూ. 5860 కోట్లకు చేరింది. ప్రస్తుతం ఉన్న డిజైన్ ప్రకారమే పూర్తి ఆయకట్టుకు నీరందించాలంటే మరో రూ. 377 కోట్లు అవుతుందని ప్రస్తుత ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటికే నిల్వ సామర్థ్యం సరిగా లేదు. 51 ఆన్‌లైన్ రిజర్వాయర్లు నిర్మించాలని గతంలో ప్రతిపాదించారు. వాటిని కలుపుకుంటే ఆ వ్యయం పదింతలు పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ బడ్జెట్‌లో పథకానికి రూ. 715 కోట్లు కేటాయించారు.

మిగతా ప్రాజెక్టుల పరిస్థితి కూడా ఇంతే...

రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకాన్ని రెండు దశలుగా చేపట్టారు. భీమా 1 ద్వారా 1.11 లక్షల ఎకరాలు, భీమా-2 ద్వారా 2.03 లక్షల ఎకరాలు సాగు చేయాల్సి ఉంది. ప్రాజెక్టు ప్రారంభ అంచనా రూ. 2158 కోట్లు కాగా ఇప్పటికీ రెండింతలు పెరిగింది. ఇంకా రెండు దశల్లో కలిపి లక్ష ఎకరాలకు నీరందనే లేదు. దీని పూర్తికి దాదాపు మరో రూ. 350 కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఈ బడ్జెట్‌లో భీమాకు కేవలం రూ. 32 కోట్లు కేటాయించారు. కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా 50 వేల ఎకరాలకు నీరందించాలి. కానీ, ఇప్పటివరకు ఆ స్థాయిలో నీరందడం లేదు. రూ. 460 కోట్లు ఖర్చు చేశారు. పూర్తి చేయడానికి మరో రూ. 100 కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. కొత్త ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. వాటినీ పరిగణనలోకి తీసుకుంటే వ్యయం పెరుగుతోంది. ఈ బడ్జెట్‌లో రివైజ్డ్ ఎస్టిమేషన్ కోసమే రూ. 429 కోట్లు కేటాయించారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం రూ. 900 కోట్లతో చేపట్టగా ప్రస్తుత అంచనా రూ. 1197.70 కోట్లకు చేరింది. ఇందులో రూ. 629.26 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా రూ. 558.34 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. అసలు కీలకమైన వల్లూరు, జూలకల్, మల్లంపల్లి రిజర్వాయర్ల ఊసే లేదు. ప్రస్తుత రేట్లను పరిగణనలోకి తీసుకుంటే రూ. 1500 కోట్లు దాటే అవకాశం ఉంది. గట్టు ఎత్తిపోతల పథకానికి రూ. 581 కోట్లు కేటాయించారు. ఇప్పటివరకు రూ. 204.96 కోట్లు ఖర్చు చేశారు. మరో రూ. 362 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది.


ప్రాజెక్టులపై పాలకులకు పట్టింపులేదు



ప్రాజెక్టులపై పాలకులకు పట్టింపు లేదు. నిర్ణయించిన కాలపరిమితి మేర నిర్మాణం చేపట్టకపోవడంతో అంచనా వ్యయం అంతకంతకూ పెరిగిపోతోంది. 40 ఏళ్లగా ఆర్డీఎస్ పూర్తి చేయకపోవడం బాధాకరం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై పాలకులకు పట్టింపులేదు. కాళేశ్వరం పూర్తి చేసినా, అప్పటి ప్రభుత్వం పాలమూరును విస్మరించింది. ఆ నిధులు ఇక్కడ పెట్టి ఉంటే పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి. కాంగ్రెస్ వచ్చి ఏడాదైనా ప్రాజెక్టుల పనులేమీ చేయలేదు. పాలకులు కాంట్రాక్టర్ల కమీషన్లకోసం అంచనాలు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- రాఘవాచారి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్

ఆలస్యంతో వ్యయం పెరుగుతోంది



రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయించే నిధులు విడుదల చేస్తే పనులు వేగంగా పూర్తవుతాయి. నిధుల విడుదలలో ఆలస్యం చేయడంతో ప్రాజెక్టు నిర్మాణ దరలు పెరుగుతున్నాయి. దాంతో వ్యయం పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, పెండింగ్ ప్రాజెక్టుల పనులు వేగవంతంగా చేయాలి. పనులు ప్రణాళికబద్ధంగా చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలి.

- జబ్బార్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

పాహిమాం.. పబ్బతి హనుమా

పదర, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పాహిమాం పబ్బతి హనుమా అంటూ భక్తజనులు, మాలధారణ స్వాములు ఇరుముడితో నల్లమలలోని పబ్బతి ఆంజనేయ స్వామి సన్నిధికి చేరుతున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడో రోజైన శుక్రవారం ఆలయంలో ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రీ, వేద పండితులు శివార్చకం శివప్రసాద్ వర్మ, రఘు శర్మల ఆధ్వర్యంలో ఉదయం విఘ్నేశ్వర, గవ్యాంతర పూజలు, మాలమంత్ర, మన్యూసూక్త, రుద్ర హోమములు నిర్వహించారు. తరువాయి నితోపాసన, బలిహరణ, మహానివేదన నీరాజనం, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. అదే విధంగా ఆలయ ఆవరణలో మంత్రోచ్చరణాల మధ్య 'హనుమాన్ వ్రతం' జరిపించారు. సాయంత్రం నిత్యోపాసన, బలిహరణ చేసి రాత్రి మారుతి భజన మండలి ఆధ్వర్యంలో భక్తి సంకీర్తనల మధ్య స్వామి వారికి గజవాహన సేవ నిర్వహించారు. అనంతరం నేత్ర పర్వంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం చేశారు. ఈ సందర్భంగా రాత్రి 9గంటలకు అచ్చంపేట రంగస్థల కళాకారుల ఆధ్వర్యంలో సంపూర్ణ సీతారాముల కల్యాణం, వీర బ్రహ్మంగారి చరిత్ర, రామాంజనేయ యుద్ధం, శ్రీ కృష్ణ యుద్ధం తదితర ఘట్టాల నాటక ప్రదర్శన చేశారు. మూడో రోజు నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాములు నాయక్, ఈవో రంగాచారి అధికారిక లాంఛనాలతో ఆహ్వానం పలికారు. శాలువా కప్పి ఆశీర్వచనాలు అందించారు.

రూ.2 కోట్ల విలువైన మాదకద్రవ్యాల దహనం

● ఉమ్మడి జిల్లాలోని ఏడాది కాలంలో పట్టివేత

● కాల్చేసిన డ్రగ్ డిస్పోజల్ కమిటీ

మహబూబ్‌నగర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 10 ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఏడాదికాలంగా పట్టుబడిన దాదాపు రూ. 2 కోట్ల విలువగల గంజాయి, ఆల్ఫాజోలం, డైజోఫాం, హాశీష్ ఆయిల్‌ను ఎక్సైజ్ పోలీసులు దహనం చేశారు. మహబూబ్‌నగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం డ్రగ్ డిస్పోజల్ కమిటీ మాదకద్రవ్యాలను కాల్చివేసింది. మొత్తం 24 కేసుల్లో పట్టుబడిన 10 కేజీల ఎండు గంజాయి, 11 గంజాయి మొక్కలు, 16 కేజీల ఆల్ఫాజోలం, 1.5 కేజీల డైజోఫాం, 5 కిలోల హాశీష్ ఆయిల్‌ను రంగారెడ్డి జిల్లాలోని జిజె మల్టీక్లేవ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన బర్నింగ్ బాయిలర్‌లో వేసి కాల్చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్‌లు శ్రీనివాస్, నరసింహారెడ్డి, సంబంధిత పోలీస్‌స్టేషన్ల సీఐలు పాల్గొన్నారు.







1, 2, 3 : పచ్చదనంతో అలరారుతున్న బొటానికల్ గార్డెన్

'సదా'శయం ఔషధ వనం

(ఇన్‌సెట్లో) సీతా అశోక పుష్పాలు (శాస్త్రీయనామం సరాక అశోక)

(ఇన్‌సెట్లో) అరుదైన పూల మొక్క హబినేరియా గిబ్సోని

» అరుదైన, ఔషధ మొక్కలకు నిలయం » అంతరించి పోతున్న జాతుల సంరక్షణ కేంద్రం » జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని బొటానికల్ గార్డెన్



ఆర్కిడ్ జాతి పూల మొక్క
శాస్త్రీయనామం పాంక్రాషియం తెలంగానెన్సే



ఎర్రచందనం మొక్క
(టీరోకార్పస్ శాంటాలైనస్)

జడ్చర్ల, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఔషధ గుణాలున్న.. అంతరించి పోతున్న.. అరుదైన మొక్కలు, చెట్లు.. అన్నీ ఒకే చోట ఉండే అద్భుతమైన నందనవనం.. గతంలో ఎక్కడా లేని రీతిలో మన రాష్ట్రం ఆకారంలో తీర్చి దిద్దిన బొటానికల్ గార్డెన్.. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉంది. వృక్షశాస్త్ర అధ్యాపకుడు ప్రొఫెసర్ డాక్టర్ సదాశివయ్య ఆధ్వర్యంలో ఈ తోట రూపు దిద్దుకున్నది. వృక్ష శాస్త్ర పరిశోధకులు, విద్యార్థులకు ఎంతగానో ఉపకరించే ఈ తోటను ఐదున్నర ఎకరాల్లో ఏర్పాటు చేశారు. అందులో మూడు ఎకరాలలో తెలంగాణ రాష్ట్రం ఆకృతితో మొక్కలను నాటి పెంచుతున్నారు. వాటిలో పండ్లు, పూలు, అటవీ, ఔషధ, ఎడారి, అలంకరణ, స్థానిక తదితర 650 రకాలకు చెందిన దాదాపు ఏడు వేలకుపైగా మొక్కలున్నాయి. ఈ తోటలోని వివిధ రకాల మొక్కలు, వాటి ప్రాధాన్యతలపై ప్రొఫెసర్ డాక్టర్ సదాశివయ్యతో 'ఆంధ్రజ్యోతి' మాట్లాడి తెలుసుకున్నది. ఆ వివరాలు మీ కోసం..

ఔషధ మొక్కలు

ఔషధ మొక్కలలో పంచతులసి, ఇన్సులిన్ మొక్క, అడ్డరసము, అర్జునవృక్షం, కచ్చూరాలు అత్యంత ప్రాధాన్యమైనవి. రామతులసి, కృష్ణ తులసి, లక్ష్మీతులసి, గుజతులసి, సబ్జా అనే ఐదు రకాల మొక్కలను పంచతులసి అంటారు. వీటితో జలుబు, దగ్గు, విరేచనాలు, వాంతులు, చర్మ రోగాలు, అజీర్తి, వాత సంబంధ వ్యాధులు నయం అవుతాయి. టైప్-2 డయాబెటిస్ వ్యాధి నివారణకు ఇన్సులిన్ మొక్క ఔషధంగా పనిచేస్తుందని, శాస్త్రీయంగా నిరూపించబడింది. అడ్డరసము మొక్క ఆకులతో చేసిన కషాయాన్ని శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు వాడుతారు. ఇది చర్మ సంబంధిత వ్యాధులతో పాటు కామెర్లు, మల బద్దకం, మొలలకు ఔషధంగా పని చేస్తుంది. అర్జున వృక్షం బెరడు, ఆకులు గుండె జబ్బు, అధిక రక్తపోటు, ఊబకాయం, చర్మ సంబంధ రోగాలను నయం చేసేందుకు ఆయుర్వేద వైద్యులు వినియోగిస్తున్నారు. కచ్చూరాలు కడుపులో మంట, విరోచనాలు, ఎలర్జీ, ఊబకాయం, గాయాలను మాన్పుతాయి. ఈ మొక్కలు సువాసనను వెదజల్లే అల్లం లాంటి కొమ్మలను కలిగి ఉండి, రెండు లేదా మూడు ఆకులను కలిగి, అత్యంత సున్నితంగా ఉంటాయి.

ఆకట్టుకునే అరుదైన మొక్కలు

అరుదైన మొక్కలలో ఒకటైన బ్రాకిస్టెల్మా అనంతగిరియెన్సే మొక్క రాష్ట్రంలోని అనంతగిరి కొండల్లో మాత్రమే పెరుగుతుంది. ఈ మొక్కను 2021లో జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సదాశివయ్య, ఉస్మానియ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్రం విభాగం డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, పరమేశ్ కనుగొన్నారు. పాంక్రాషియం తెలంగానెన్సే మొక్క రాష్ట్రంలోనిలోని నల్లమల అడవులలో మాత్రమే పెరుగుతుంది. ఈ మొక్కను కూడా 2018లో డాక్టర్ సదాశివయ్య కనుగొన్నారు. దీనికి తెలంగాణ పేరు ప్రతిబింబించేలా నామకరణం చేయడం విశేషం. హాబినేరియా గొబ్సోని మొక్కలు ఆర్కిడ్ జాతికి చెందినవి. ఇవి కూడా రాష్ట్రంలోని అనంతగిరి కొండల్లో పెరుగుతాయి. హెర్బల్ లిప్‌స్టిక్ ట్రీగా పేరుపొందిన బిక్స ఒరల్లిన మొక్కలను కూడా ఈ బొటానికల్ గార్డెన్‌లో పెంచుతున్నారు. వీటి విత్తనాల నుంచి సహజ సిద్ధమైన లిప్‌స్టిక్‌ను తయారు చేసారు. ఆండ్రోగ్రాఫిస్ నల్లమలయాన మొక్క తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని నల్లమల అడవులలో మాత్రమే ఉంటాయి. బార్లీరియా అనే ప్రజాతికి చెందిన అలంకరణ మొక్కలు డిసెంబరాలు కూడా ఇక్కడ ఉన్నాయి.



అనంతగిరి కొండల్లో మాత్రమే పెరిగే అరుదైన మొక్క బ్రాకిస్టెల్మా అనంతగిరయెన్సే

అంతరించిపోతున్న మొక్కలు

అంతరించిపోతున్న మొక్కలలో గాలి బుడగ చెట్టు, సీతా అశోక, ఎర్రచందనం, అడవి గుగ్గిలం, సైకాస్ బెడ్డోమి మొక్కలు అత్యంత ప్రధానమైనవిగా చెప్పవచ్చు. గాలి బుడగ చెట్టు ఆంధ్రప్రదేశ్‌లోని కడప, తమిళనాడులోని సేలం జిల్లాల్లో మాత్రమే ఉన్నాయి. దీనిని అంతరించి పోతున్న చెట్టుగా ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) గుర్తించింది. సీతా అశోక చెట్టు దట్టమైన అడవిలో ఐదు మీటర్ల ఎత్తు మాత్రమే పెరుగుతుంది. దీనికి కాషాయం రంగులో గుత్తులు, గుత్తులుగా పూలు పూస్తాయి. రామాయణంలో ఈ చెట్టు ప్రస్తావన ఉంటుంది. రావణ లంకలోని అశోక వనంలో ఈ చెట్టు కిందనే సీతమ్మ కూర్చుంది. అందుకే దీనిని సీతా అశోక చెట్టు అంటారని పండితులు చెప్తుంటారు.

ఎర్రచందనం మొక్కలు ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో మాత్రమే సహజంగా పెరుగుతాయి. అడవి గుగ్గిలం మొక్క కేవలం తిరుమల కొండలలో మాత్రమే పెరుగుతుంది. ఈ మొక్క కాండం నుంచి సాంబ్రాణిని సేకరిస్తారు.

అలాగే సైకాస్ బెడ్డోమీ మొక్కలు సైతం తిరుమల కొండలు, నెల్లూరులోని పెంచలకోన అభయారణ్యంలోనే పెరుగుతాయి. ఇవి మూడు నుంచి ఐదు అడుగుల ఎత్తు మాత్రమే పెరుగుతాయి. ఈ మొక్కలు సుమారు 30 కోట్ల సంవత్సరాల క్రితం డైనోసారస్‌లతో కలిసి భూమి మీద జీవించినట్లు తెలుస్తోంది.



డిసెంబరు పూల మొక్క
(శాస్త్రీయనామం బార్లేరియా క్రిస్టేట)



లిప్‌స్టిక్ మొక్క గింజలు
(శాస్త్రీయనామం బిక్సఒరల్లిన)

స్పోర్ట్స్ బాక్స్

'సీఎం కప్'ను విజయవంతం చేయాలి

» 16 నుంచి జిల్లా స్థాయి పోటీలు : డీవైఎస్‌వో



సమావేశంలో మాట్లాడుతున్న డీవైఎస్‌వో శ్రీనివాస్, చిత్రంలో ఎన్పీ వెంకటేశ్, కురుమూర్తి గౌడ్, జాకీర్ తదితరులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సీఎం కప్ క్రీడాపోటీలను విజయవంతం చేయాలని మహబూబ్‌నగర్ డీవైఎస్‌వో శ్రీనివాస్ అన్నారు. సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల నిర్వహణపై క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయులతో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కప్ పోటీలు గ్రామ, మండల స్థాయిలో ముగిశాయని తెలిపారు. ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేసి విజయవంతం చేసేందుకు క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్పీ. వెంకటేశ్ మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలకు అన్ని సంఘాల నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్, ఎస్‌జీఎఫ్ అండర్-17 సెక్రటరీ శారదాబాయి పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీలో ప్రతిభ చాటాలి

» ఎస్వీఎస్ రెసిడెంట్ డైరెక్టర్ రాంరెడ్డి



క్రీడాకారులు రాజేశ్‌నాయక్, సౌమిత్, గౌతమ్, వినయ్‌గౌడ్‌లతో ప్రిన్సిపాల్ డాక్టర్ కేపీ.జోషి, వైస్ ప్రిన్సిపాల్ రోహిత్‌దీక్షిత తదితరులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబర్ 13 (ఆంధ్రజ్యోతి) : సౌత్‌జోన్ వాలీబాల్ టోర్నీలో ప్రతిభ చాటి జట్టు విజయానికి కృషి చేయాలని ఎస్వీఎస్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి రెసిడెంట్ డైరెక్టర్ రాంరెడ్డి అన్నారు. కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల వాలీబాల్ టోర్నీలో పాల్గొనే కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వాలీబాల్ పురుషుల జట్టుకు ఎస్వీఎస్ వైద్య కళాశాల విద్యార్థులు రాజేశ్‌నాయక్, సౌమిత్, గౌతమ్, వినయ్‌గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాంరెడ్డి మాట్లాడారు. సౌత్‌జోన్ పోటీలకు కళాశాలకు చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు పూర్తి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పోటీల్లో రాణించి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కేపీ.జోషి, వైస్ ప్రిన్సిపాల్ రోహిత్‌దిక్షిత్, ఫిజికల్ డైరక్టర్ ఆర్. దామోదర్‌రెడ్డి, డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

మహిమాన్వితం.. వల్లభాపురం

» నేడు దత్త జయంతి సందర్భంగా శ్రీపాదవల్లభుడికి ప్రత్యేక పూజలు

మక్తల్ రూరల్, డిసెంబర్ 13 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా, మక్తల్ మండలంలోని పస్పుల సమీపంలోని వల్లభాపురం మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతోంది. దత్త జయంతి సందర్బంగా శనివారంలో ఇక్కడ ప్రత్యేక పూజలు చేయనున్నారు. దత్తాత్రేయుడి భక్తులు, తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం గ్రామానికి సుమతి, అప్పలరాజుశర్మ దంపతులకు స్వామి వరంతో కుమారుడు జన్మించగా, పాదవల్లభుడని పేరు పెట్టుకున్నారు. బాలుడు ఆరో ఏటనే వేదాలు, ఉపనిషత్తులు నేర్చుకున్నాడు. 16వ ఏట తన జన్మ వృత్తాంతాన్ని తల్లిదండ్రులకు వివరించి, గోకర్ణం, శ్రీశైలం తదితర క్షేత్రాల్లో పర్యటించారు. చివరకు వల్లభాపురం సమీపంలో కృష్ణానది మధ్యనున్న కుర్వపురం వద్ద స్థిరపడ్డారు. ఇక్కడ కొన్ని సంవత్సరాల పాటు రాత్రి వేళ నది మధ్యలోనున్న పెద్ద కొండరాయిపై తపస్సు చేసేవాడు. అలా తపస్సు చేస్తూ అక్కడే అంతర్ధానమయ్యారని స్థానికులు చెప్తుంటారు. ఆయన తపస్సు చేసిన ప్రాంతంలోనే భక్తులు ఆలయం నిర్మించారు. గర్భాలయంలో శ్రీపాద వల్లభుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు పుట్టిలో నదిని దాటి వస్తుంటారు. ఇక్కడి మేడిచెట్టు వద్ద వెలసిన పాతాళ వినయకుడికి భక్తులు పూజలు చేస్తారు. శ్రీపాద శ్రీవల్లభుడితో పాటు నరసింహ సరస్వతీ స్వామి (మహరాష్ట్ర) మాణిక్య ప్రభు మహరాజ్ (గుల్బర్గా), అక్కల్‌కోట మహరాజ్(అక్కల్) షిరిడీ సాయి దత్తాత్రేయుడి అవతారాలని చెబుతారు. దత్త జయంతి సందర్భంగా 14న ఉదయం నాలుగు గంటలకు మహా మంగళ హారతి, ఏడు గంటలకు రుద్రాభిషేకం, ఉయ్యాల పూజ, దత్తహోమం, మాల విరమణ కార్యక్రమాలుంటాయి. 15న అభిషేకం, పూజలు, ఉయ్యాల సేవ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



వల్లభాపురం సమీపంలోని కృష్ణానది పుష్కరఘాట్‌లో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

వల్లభాపురానికి చేరుకోవాలి ఇలా..

హైదరాబాద్ నుంచి రాయిచూరు వెళ్లే మార్గంలో మక్తల్ పట్టణం నుంచి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఈ క్షేత్రం ఉంది. ముందుగా మక్తల్‌కు చేరుకొని, అక్కడి నుంచి ప్రత్యేక బస్సులు, ఆటోలో వల్లభాపురం చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచి మక్తల్‌కు దాదాపు 165 కిలోమీటర్లు కాగా, మక్తల్ నుంచి 20 కిలోమీటర్ల దూరంలో వల్లభాపురం ఉంటుంది.

కేబీఎస్ ఏటీఎంలో చోరీకి యత్నం

» యంత్రాన్ని ధ్వంసం చేసిన దుండగుడు » సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి పట్టివేత



నారాయణపేటలో ధ్వంసమైన ఏటీఎం

నారాయణపేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం ముందున్న కృష్ణా, భీమా గ్రామీణ బ్యాంకు (కేబీఎస్) ఏటీఎంను ఓ దుండగుడు ధ్వంసం చేసి, చోరీకి యత్నించారు. కానీ డబ్బు తీసుకోవడం సాధ్యం కాక వెళ్లిపోయాడు. ఈ సంఘటన బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో జరిగింది. ప్రధాన రహదారి కావడం, జన, వాహన సంచారం ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ఉండే ఏటీఎంను ధ్వంసం చేయడం చర్చనీయాంశం అయ్యింది. సంఘటనపై బ్యాంకు మేనేజర్ బాల వెంకటన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే విచారణను ప్రారంభించిన పోలీసులు ఆ ప్రాంతంలోని పలు సీసీ కెమెరాల ఫుటేజీల పరిశీలించి, నిందితుడిని గుర్తించారు. పట్టణంలోని కురువగేరికి చెందిన తోళ్ల మల్లేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించడంతో నేరాన్ని అంగీకరించారు. అతడి నుంచి ఏటీఎంను ధ్వంసం చేసేందుకు వినియోగించిన కొడవలిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తానికి చోరీ కేసును పోలీసులు రెండు గంటల్లో చేదించారు. ఈ విషయంపై ఎస్ఐలు వెంకటేశ్వర్లు, కృష్ణదేవ్ రాము, అంజనేయులు, లింగమూర్తిలను సీఐ శివశంకర్ అభినందించారు.

పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

» భక్తి శ్రద్ధలతో ధ్వజారోహణ » నేడు ప్రభోత్సవం

మక్తల్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా మక్తల్‌లో పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఉదయం అర్చకులు ధ్వజారోహణం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అంతకు ముందు పట్టణంలోని ఉత్తరాది మఠం నుంచి ఆలయం ఊరేగింపు నిర్వహించారు. వారం రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయని ధర్మకర్త ప్రాణేషాచారీ, కార్యదర్శి శ్యామ్‌సుందర్‌చారీ తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు అరవింద్, మాన్వి రామారావు, వాదిరాజ్, భక్తులు చంద్రకాంత్‌గౌడ్, బాల్రెడ్ మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, కట్టా సురేష్‌కుమార్‌గుప్తా, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం పది గంటలకు పవమాన హోమం, సాయంత్రం ఆరు గంటలకు నెమలివాహనసేవ, 6.30 గంటలకు ప్రభోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ప్రాణేషాచారీ, అర్చకులు అరవింద్ తెలిపారు.



ధ్వజారోహణం చేస్తున్న అర్చకులు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో
ఇద్దరి మృతి

తెలకపల్లి/ అయిజ టౌన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. హైదరాబాద్‌లోని బడంగ్‌పేటలో ఉంటున్న ముగ్గురు స్నేహితులు చింతకుంట్ల ఆంజనేయులు, క్యాసనపల్లి ప్రభుదేవా, అఖిల్ గురువారం రాత్రి ద్విచక్రవాహనంపై నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని గోలగుండం గ్రామానికి బయలు దేరారు. కమ్మారెడ్డిపల్లి మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొన్నది. దీంతో వాహనం నడుపుతున్న ప్రభుదేవా (18) అక్కడికక్కడే మృతి చెందాడు. గోల గుండం గ్రామానికి చెందిన ఆంజనేయులు, అఖిల్ గాయపడ్డారు. మృతుడి తండ్రి చిన్న గురువయ్య శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలకపల్లి ఎస్ఐ బీ.నరేష్ తెలిపారు.

జోగుళాంబ గద్వాల జిల్లా అయిజకు చెందిన విద్యుత్ సంస్థ కాంట్రాక్ట్ ఉద్యోగి కిష్టన్న (49) శుక్రవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై ఆఫీస్‌కు బయలుదేరాడు. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో, పక్క నుంచి వెళ్తున్న బస్సుకు తగిలి కింద పడ్డాడు. ఆయన కాలిమీద నుంచి బస్సు వెనుక చక్రం వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయనను అంబులెన్స్‌లో కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెదాడు. మల్దకల్ మండలం, అమరవాయి గ్రామానికి చెందిన కృష్ణ 25 ఏళ్లుగా అయిజలోని విద్యుత్ కార్యాలయంలో కాంటాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్‌భాస్కర్ తెలిపారు.

న్యూస్ బాక్స్

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరు రోజుల జైలు శిక్ష

శ్రీరంగాపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గతేడాది డిసెంబరు 31న పోలీస్ శాఖ నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ కేసులో గోవర్ధనగిరికి చెందిన గోపాల్‌ను కోర్టు ఎదుట హాజరుపరచగా ఆయనకు వనపర్తి జడ్జి ఆరు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమ్మెల్యేకు సన్మానం

కొత్తకోట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పామాయిల్ పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మ.దుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి అమడబాకుల శివారులోని ఓ హోటల్‌లో పామాయిల్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వాణిజ్య పంటలతో రైతులను అభివృద్ధిలోకి తీసుక రావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేను రైతులు శాలువాతో సన్మానించారు. ప్రశాంత్, గొల్లబాబు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలి మృతికి సంతాపం

వనపర్తి క్రైమ్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హై స్కూల్‌లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె ఇటీవల జిల్లా కేంద్రంలోని బాలికల హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తూ.. బాలుర హైస్కూల్‌కు బదిలీ అయ్యారు.

స్వీపర్ మృతికి..

శ్రీరంగాపురం : మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న అయ్యన్న మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్య క్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు రూ.11 వేల ఆర్థిక సాయం అందించారు. గోవిందు, విష్ణు, రామచందర్, రాముడు, మద్దిలేటి పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలు అవసరం

శ్రీరంగాపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని బీఎస్పీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సొంత ఖర్చులతో వాలీబాల్ గ్రౌండ్ అభివృద్ధి చేసి, వారికి వాలీబాల్ క్రీడా సామగ్రిని విద్యార్థులకు అందించారు. స్వామి, రాముడు, నగేష్ శేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు అందజేత

శ్రీరంగాపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల స్థాయిలో జరిగిన సీఎం కప్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు ఇచ్చి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి రూ.20 వేలతో దుస్తులు పంపిణీ చేసినట్లు మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తెలిపారు. ఎంపీడీవో రవి నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీవో రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు

కొత్తకోట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో జరిగిన సీఎం కప్ క్రీడల్లో కొత్తకోట ఫ్యూపుల్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆ పాఠశాల డైరెక్టర్ చంద్రహాసన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీల్లో బాలికలకు మొదటి బహుమతి, 60 మీటర్ల రన్నింగ్‌లో ప్రథమ, యోగాలో ద్వితీయ స్థానంలో నిలిచారని చెప్పారు.

నాయకులకు సన్మానం

పెబ్బేరు, శ్రీరంగాపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల యూత్ కాంగ్రెస్‌కు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన నాయకులకు సన్మానం చేసినట్లు వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చెప్పారు. గ్రామానికి చెందిన శివ, పెబ్బేరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేష్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్‌ను సన్మానించి అభినందించారు. రమేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డికి..

పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఈగ సంజీవరెడ్డిని పెబ్బేరులో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి నివాసంలో శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. మాస్టర్ మైండ్ పాఠశాలల ప్రిన్సిపాల్ లావణ్య, డైరెక్టర్ రంగారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో బలోపేతం

అమరచింత, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత బూత్ స్థాయి నుంచి బీజేపీ బలోపేతంగా ఉందని బీజేపీ రూరల్ అధ్యక్షుడు హరీష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చంద్రఘడ్, ఈర్లదిన్నె తదితర గ్రామాల్లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డితో కలిసి బీజేపీ బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీకాంత్, కురుమారెడ్డి, ఆనంద్, శివ పాల్గొన్నారు.

లో వోల్టేజీ సమస్య పరిష్కారం

వనపర్తి అర్బన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 28వ వార్డులో కొన్ని నెలలుగా విద్యుత్ లోవోల్టేజీ సమస్య ఉంది. దీన్ని పరిష్కరించినట్లు కౌన్సిలర్ మంజుల గోపాల్ తెలిపారు. గతంలోని 100 వాట్స్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి, కొత్తగా 160 వాట్స్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరించారని చెప్పారు.

వెదజల్లే పద్ధతికి శ్రీకారం

- కూలి రేట్లు పెరగడంతో మొగ్గుచూపుతున్న రైతులు


గోవర్ధనగిరిలో వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన వరి పంట

పెబ్బేర్ రూరల్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయం సాగు రైతులకు భారంగా మారడంతో పంట సాగును మరో పద్ధతిల్లో సాగు చేసుకుంటూ పెట్టుబడులను తగ్గించుకుంటున్నారు. పెరుగుతున్న ఖర్చులు తగ్గించుకోవడం, కూలీల కొరతను అధికమించడం కోసం రైతులు వరి పంట సాగును చల్లే పద్ధతి, డ్రమ్ము సీడర్ పద్ధతిని అవలంబిస్తున్నారు. ఇక నీరు అధికంగా ఉండే భూముల్లో మాత్రం రైతులు నారుమడులను పోసి వరినాట్లు వేసుకుంటున్నారు. చల్లుడు, డ్రమ్ముసీడు పద్ధతిలో కూడా మంచి దిగుబడి వస్తుండడంతో రెండు సంవత్సరాల నుంచి రైతులు క్రమంగా ఈ పద్ధతుల వైపు మొగ్గుచూపుతున్నారు.

ప్రత్యామ్నాయ పద్ధతులు..

వరి పంటల సాగుకు కూలీలతో నాటు వేయడంతో వ్యవసాయం సాగు ఖర్చులు పెరుగుతుండటం, కూలీలు అనుకున్న సమయానికి రాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పద్ధుతులను అవలంబిస్తున్నారు. రైతులు ముందుగా వరి విత్తనాలను 24 గంటల పాటు నానబెడతారు. అనంతరం 12 గంటల పాటు గోనె సంచుల్లో ఉంచడంతో విత్తనాలు మొలకలు వస్తాయి. వీటిని చల్లడం, డ్రమ్ముసీడు పద్ధతిలో విత్తనాలు చల్లుతున్నారు. వీటిని చల్లడానికి ఎకరానికి రూ.500 చొప్పున చల్లుకుంటారు. దీంతో నాట్ల ఖర్చులు తగ్గటమే కాకుండా పంట దిగుబడులు పెరుగుతాయని రైతులు అభిప్రాయ పడుతున్నారు. యాసంగి సిజన్ కావడంతో రైతులు కూలీల కొరతను, అధిక ఖర్చులను తగ్గించుకునేందుకు ఈ పద్ధతులను అవలంబిస్తున్నారు.

ఖర్చులను తగ్గించుకునేందుకే..

గతంలో నాటు వేసేందుకు కూలీలకు ఎకరం చొప్పున ధర ఇచ్చేవారు, ఇప్పుడు అలా కాకుండా నాటుకువచ్చే వారికి రోజు వారి కూలీ ఇవ్వాల్సి వస్తుంది. గతంలో ఎకరాకు రూ.5 వేల నుంచి ఆరు వేల వరకు ఖర్చు వస్తుంది. దీంతో రైతులు వడ్లు చల్లే పద్ధతిని వాడుతున్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి


భోజనాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ శ్రీనివాసులు

వీపనగండ్ల, డిసెంబరు 13, (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ.. ఆరోగ్య జాగ్రత్తలపై విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అ.దికారి డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కొత్తకోటలో నిర్వహిస్తున్న వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. వంట గదికి వెళ్లి వంట సామగ్రిని, భోజనాన్ని పరిశీలించారు. పౌష్టికాహారం అందించాలని, పాఠశాల సిబ్బందికి తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మానసిక ప్రశాంతత అలవార్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. రాబోయే పరీక్షలపై భయపడాల్సిన అవసరం లేదని, ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే అంతా సులభతరమే అని తెలిపారు. విద్యార్థులకు వారానికి రెండు రోజులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆర్‌బీఎస్‌కే టీంను ఆదేశించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

వనపర్తి అర్బన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లోని సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలిసి జిల్లాలోని 25 సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఇళ్లు భూములు కోల్పోయిన వారికి ఆనాటి ప్రభుత్వం 98 జీవో ఇచ్చిందని, ఉమ్మడి జిల్లాలో 4 వేల మందిని నిరుద్యోగులుగా గుర్తించారని, వారికి ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. అదే విధంగా ఘణపూర్ మండలంలోని గణపసముద్రం నిర్వాసితుల భూముల రైతులకు నష్టపరిహారం 2013 భూ సేకరణ పథకం ద్వారా ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలాల పట్టాదారులైన అమరచింత, ఆత్మకూరు, వనపర్తి కంచిరావుపల్లిలోని పట్టాదారులకు ఇళ్ల స్థలాలు వెంటనే చూపించాలని కోరారు. కార్యవర్గ సభ్యులు జీఎస్ గోపి, బాల్‌రెడ్డి, లక్ష్మి, మండ్ల రాజు పాల్గొన్నారు.

ఉనికి కోసమే బీఆర్ఎస్ నాయకుల ధర్నాలు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నెల రోజుల్లో మున్సిపాలిటీ పాలకవర్గం పదవి ముగిస్తునడంతో అభివృద్ధి చేయలేని వారు ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం తగదని వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. పాలకవర్గం నిర్లక్ష్యంతోనే రోడ్డు వెడల్పులో ఇళ్లను తొలగించలేదని, రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేదని, వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యేపై బురద చల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో డ్రైనేజీకి మంజూరైన రెండు కోట్ల 80 లక్షలు నిధులు, ప్రభుత్వం మారడంతో.. వెనక్కి వెళ్లాయని చెప్పారు. వాటిని ఎమ్మెల్యే మేఘారెడ్డి తిరిగి మంజూరు చేయించడంతో ఆలస్యమైందని, ఈ పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మార్కెట్ వైస్‌చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... పాలకవర్గం పనిచేయకుండా ధర్నాలకు దిగడం సిగ్గుచేటన్నారు. రోడ్డు వెడల్పులో నష్టపోయిన ప్రతీఒక్కరిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని, వారికి ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం మంజూరుకు కృషి చేస్తామన్నారు. గంధం రాజశేఖర్, వెంకటేష్, సాగర్, రంజిత్ కుమార్, ఎల్లస్వామి, సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తి

ఆత్మకూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి కాలనీలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయ ప్రారంభం అలాగే హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థల దాత మొగిలి శ్రీధర్ గౌడ్, గర్భగుడి దాత గాడి లక్ష్మీనారాయణ తెలిపారు. ఆత్మకూరు పట్టణ ప్రజల చిరకాల కోరిక అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం పట్టుదలతో అందరి సహకారంతో సుమారుగా ఐదు కోట్ల వ్యయంతో నిర్మించినట్లు చెప్పారు. శబరిమలలోని అయ్యప్ప స్వామి దేవాలయ నమూనాతో ఆత్మకూరు పట్టణంలో నిర్మించిన దేవాలయం భక్తులకు ఆకట్టుకునేలా బహు సుందరంగా నిర్మించామన్నారు. శనివారం వేద పండితుల ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు హాజరుకావాలని కోరారు.

నేడు విద్యార్థులతో ఎమ్మెల్యే సహపంక్తి భోజనం

వనపర్తి అర్బన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం సమీపంలోని నాగవరంలోని బీసీ వసతి గృహంలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే మేఘారెడ్డి శనివారం మధ్యాహ్నం 12 గంటలకు సహపంక్తి భోజనం చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ప్రాంతంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వసతిగృహాల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేయాలని పిలుపునిచ్చారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

ఆత్మకూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పిన్నంచర్లలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. భాస్కర్, శ్రీనివాసులు, రహమతుల్లా, తులసిరాజ్, గణేష్ పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

కొత్తకోట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణ అభివద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. అమృత్(అటల్ మిషన్ ఫర్ రిజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్ మిషన్) పథకం కింద కొత్తకోట మునిసిపాలిటీకి రూ.14 కోట్ల 83 లక్షల నిధులు విడుదల చేశారన్నారు. 15, 16వ ఆర్థిక సంఘం నుంచి ఇప్పటికే 30 కోట్ల పైచిలుకు నిధులు విడుదలైనట్లు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వెంకటోరెడ్డి, భరత్ భూషణ్, నవీన్ కుమార్‌రెడ్డి, బాలస్వామి, రాఘవేందర్‌గౌడ్, రాజారాం పాల్గొన్నారు.

పడిపూజలో పాల్గొనాలని మాజీ మంత్రికి ఆహ్వానం

పెబ్బేరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : పెబ్బేరు అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించే 13వ వార్షికోత్సవం మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనాలని గురుస్వాములు ఎల్లయ్య యాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు జగన్నాథం నాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రామ్ యాదవ్, దిలీప్ రెడ్డి, కౌన్సిలర్ ఎల్లారెడ్డి, బాలవర్ధన్, వడ్డే రమేష్, గోవింద నాయుడు, అఖిల్ కోరారు.

యువకుడికి గాయాలు

కొత్తకోట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనిమెట్ట చెందిన నరేష్ జాతీయ రహదారి దాటుతుండగా కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు ఢీకొట్టింది. గాయపడిన నరేష్‌ను చికిత్స నిమిత్తం 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పక్కాగా చేపట్టాలి


ఆత్మకూరులో సర్వేను పరిశీలిస్తున్న శ్రీరామ్‌రెడ్డి


వనపర్తిలో పరిశీలిస్తున్న మహేష్

ఆత్మకూరు ,డిసెంబరు13 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇంటి సర్వేను పక్కాగా చేపట్టాలని ఆత్మకూరు ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పిన్నంచర్లలో చేపట్టిన ఇందిరమ్మ ఇంటి సర్వేలో పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తుదారుడి ఇంటి వద్దకు వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాలను పక్కాగా సేకరించాలని సూచించారు. గుడిసె, మట్టి మిద్దె, పెంకుటిల్లు, రేకుల ఇల్లు వంటి లబ్ధిదారులకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని, అలాగే ఖాళీ స్థలాలు గుర్తించి పూర్తి ధ్రువపత్రాలను యాప్ ద్వారా పొందుపరచాలని సూచించారు. ఈ సర్వే 28వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు.

సర్వే చేసి అర్హులైన వారిని గుర్తింపు

వనపర్తి అర్బన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రధాన హామీల్లో ఇందిరమ్మ ఇళ్లపై ఇంటింటి సర్వే చేపడుతున్నామని మునిసిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రామ్‌నగర్‌లో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన వారిని సర్వే చేసి గుర్తిస్తున్నట్లు చెప్పారు.

ఖిల్లాఘణపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆగారంలో శుక్రవారం ఎంపీడీవో వెంకటాచారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఇంటిని సందర్శించి దరఖాస్తుదారుల వివరాలను యాప్‌లో ఫొటోతో సహా అప్‌లోడ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవికుమార్, జయాకర్, బాలు, రమేష్, నరసింహ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేర్ రూరల్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు వివరాలను తప్పులు లేకుండా చేపట్టాలని జడ్పీసీఈవో యాదయ్య అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కంచిరావుపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు.


ఆగారంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకటాచారి


కంచిరావుపల్లిలో వివరాలు తెలుసుకుంటున్న యాదయ్య

విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యం



విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఈవో జయశంకర్

ఖిల్లాఘణపురం , డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్య ప్రమాణాలను పెంచడమే క్లాస్‌మేట్ సంస్థ లక్ష్యమని విశ్రాంత డిప్యూటీ డీఈవో విశ్వనాథం తెలిపారు. మండలంలోని సోలీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం క్లాస్‌మేట్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆంగ్ల పదజాల పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో జయశంకర్ మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నారు. 14 మంది విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను బహుమతులుగా ప్రదానం చేశారు. రాఘవేందర్, ఉమాదేవి, కాళిదాసు, మునవర్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ క్రియాశీల సభ్యత్వాలు పెంచాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్ రెడ్డి

ఖిల్లాఘణపురం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ క్రియాశీల సభ్యత్వాలు పెంచాలని బీజేపీ సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రతినిధి రాజేందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని బీజేపీ బూత్ అధ్యక్షుడు బెస్త శివ ఇంటి ఆవరణలో శుక్రవారం బీజేపీ బూత్ కమిటీల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రతినిధి రాజేందర్ రెడ్డి మాట్లాడారు. మండలంలో బూత్ కమిటీల ఎంపిక పూర్తి చేసి సంస్థాగత ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్, బుచ్చిబాబు, రవి నాయక్, విక్రమ్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న టి.సాగర్

వనపర్తి అర్బన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్రికుంటలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో రైతు సంఘం జిల్లా కార్యాలయానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారాన్ని చేపట్టిన బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో 2023 డిసెంబరులో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని మండిపడ్డారు. కేంద్ర, ప్రభుత్వం రైతులకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాల్‌రెడ్డి, పరమేశ్వరచారి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజు, జీఎస్ గోపి, దేవేందర్, ఎస్.రాజు, పెద్ద ఖాజా, రవి ప్రసాద్, భగత్ పాల్గొన్నారు.

మూడు మినీ లిఫ్టులు ప్రారంభం


పెద్దమందడిలో మినీ లిఫ్టులను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దమందడి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో పెద్దమందడి మండల రైతులకు సాగునీటి వసతి కల్పించడం కోసం రాంకీ సంస్థతో మాట్లాడి స్వచ్ఛందంగా మూడు మినీ లిఫ్టులను ఏర్పాటు చేయించారు. వాటిని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం రైతులతో కలిసి ప్రారంభించారు. సుధాకర్‌రెడ్డి కుంట, అరవింద్ కుంట, వాయిల్లా కుంటలకు మినీ లిఫ్టుల సాగునీరు అందించనున్నారు. రైతుల పొలాలకు పైపులైన్లు గతంలోనే మంజూరు చేయగా.. ప్రస్తుతం పూర్తి చేశారు. స్వచ్ఛందంగా లిఫ్టులకు అయ్యే ఖర్చును రాంకీ భరించి పనులు అన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, రాములు, పురుషోత్తంరెడ్డి, నాగన్న, కురుమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, కొండన్న పాల్గొన్నారు.

సామర్థ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలి


వెల్టూరులో విద్యార్థులను పరీక్షిస్తున్న వరప్రసాద్‌రావు

పెద్దమందడి, డిసెంబరు 13, (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో చదవడం రాయడం వంటి సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి బాణం విష్ణు, మోజర్ల, మద్దిగట్ల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం వారు పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించారు.

ఘనంగా సన్మానం

మోజర్ల, మద్దిగట్ల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్‌రావు గురువారం వనపర్తి జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. ఎంపికైన అనంతరం తొలిసారి వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడంతో వెల్టూరు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి బాణం విష్ణు తన సహచార ఉపాధ్యాయ బృందంతో కలిసి జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వరప్రసాద్‌రావును శాలువాతో ఘనంగా సన్మానించారు.

పేదలపై పాలకుల నిర్లక్ష్యం తగదు

అమరచింత, డిసెంబరు13 (ఆంధ్రజ్యోతి) : ఇళ్లు, ఇంటి స్థలాలు లేని పేదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి సరికాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.సాగర్ పేర్కొన్నారు. శుక్రవారం అమరచింత దుంపాయికుంటలో గుడిసెలు వేసుకుని ఇంటి స్థలాలు చూపాలని నిరసన తెలుపుతున్న లబ్ధిదారులకు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులుతో కలిసి ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. 1997లో ఈ ప్రాంత పేద లబ్ధిదారులను గుర్తించి పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం నేటికీ స్థలాలు చూపకపోవడం విచారకరమని అన్నారు. రెండేళ్లుగా గుడిసెలు వేసుకుని నిరసన తెలుపుతున్నా.. పాలకులు స్పందించకపోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు. రాష్ట్రంలో ఇలాంటి పేదలను గుర్తించి ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద ఇంటి స్థలాలు చూపడంతో పాటు ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్‌రెడ్డి, మండల కార్యదర్శి జీఎస్ గోపి, ఎస్.రాజు, అజయ్, ఆర్ఎన్ రమేష్, బుచ్చన్న, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

హామీలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు..


ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణానికి శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమించి సాధించుకున్న తెలంగాణలో అధికారం కోసం అడ్డుగోలు హామీలు ఇచ్చి అమలు ఎక్కడ చేశారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేస్తే... హరీశ్ రావు మూడున్నర కోట్లు మాత్రమేనని మాట్లాడడం దురదృష్టకరమన్నారు. కేసీఆర్ తప్పులను ఎండగట్టుతుంటే.. హరీశ్‌రావు ఉనికి కోసం అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా.. ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రజా పాలన అందిస్తున్నామన్నారు. మార్కెట్, సీడీసీ చైర్మన్లు ప్రశాంత్, గొల్లబాబు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చెన్నమ్మ నాయకులు బీచుపల్లి యాదవ్, శ్రీనివాసులు, బోయోజ్, కృష్ణారెడ్డి, కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, డాక్టర్ బాబు, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.